# ధర్మసాధని

[బ్రహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౪.
సంచిక ౨౩.

4 1921
కాకినాడ:—శనివారము, ౪, జూన్, ౧౯౨౧.

చందా సం॥ రు. 3
విడిసంచిక అ ౧.

## ఓమ్.

"ఓస్వామీ, మాపాపముల నన్నిటిని పోగొట్టి యేది శుభమో దానిని మాకు కలుగజేయుము."

---

## హింసాఫలము.

ఒక మంత్రి ప్రజలపై పన్నులు విశేషముగా వేసి పీడించి ధనము సంపాదించుచు చక్రవర్తి మెప్పు మెచ్చులు సంపాదించుచుండెను. ప్రజలు తిండిలేక మల మల మాడుచు హాహాకారములు సేయుచుండిరి. చూడచుట్టము, మొక్క దైవము లేని ఆదీనుల గాంచిన, ఆరాజు పరిపాలనము కలి పురుషునకు నిలయమై మహా ఘోరముగా నుండెనని చెప్పక చెప్పుచుండెను. అనేకులు గ్రామములు విడి పరదేశముల పాలై తల్లిని కానని పిల్లలు, పిల్లలను కానని తల్లిదండ్రులు వికా వికలై పోవుచుండిరి. దారిదోపిడిగాం డ్లెందరినో హింసించుచుండిరి. వధలచే దేశము సంక్షుభితమై యుండెను.

తే. గీ. ఎవఁడు దీనుల బాధింప నెంచు వాని
 నీశ్వరుఁడు పట్టిబాధింప నెంచుచుండు
 పాప పుణ్యాలు దప్ప వెవ్వారికైన
 బ్రహ్మ కొడుకైన బ్రతికనే రావణుండు.

కం. దావానలంబు కనుపడి
 నావాలను మాడ్చుకంటె నధిక తరముగన్
 వేవేగ మాడ్చు దీనుల
 భావము బాధించువాని వంశము వింటే.

మరియు పులి యెల్లజంతువులకు రాజుగను, గాడిద యెల్లజంతువుల కన్న నధికమైనది గను నెన్నబడుచున్నది. గాని వీనిరెంటిని పోల్చి చూచినప్పుడు మనుష్యులను బీల్చి చెండాడు పులికంటె బరువును మోసి పనికి తోడ్పడు గాడిదయే మంచిదని భావించబడుచున్నది.

తే. గీ. దీనమైన ఖరము తెలివిలేనిదియైన
 బరువు మోయుగాన వందనీయ
 మెద్దు మొదలు జంతులెంతయు పూజ్యముల్
 కఱచు వ్యాఘ్రములము కంటె మనకు.

కావున దురాత్ముడైన మంత్రి ప్రజలను పీడించుటచే వ్యాఘ్ర బిరుదాంకితుడై పిలువబడుచుండెను. వాని దుశ్చరిత్రము చక్రవర్తి విని వివిధములైన బాధలయందుడించి వాని యాస్తియంతయు కాల్చి ఆజ్వాల అమాయకులగు ప్రజల మానసిక క్షోభ గాదలంచునట్లుగా గావించి వాని తలగండకత్తెరని పెట్టి కత్తిరించెను. అంతతో వాని దుశ్చరితము ముగిసినది.

కం. పరమేశ్వరుండు కరుణన్
 సిరియును నుద్యోగ మిచ్చి చెన్నలరింపన్
 నిరుపేదల దయఁ గావఁగ
 నరయుం గావలయు నాత డాత్మజ్ఞుండై.

ధనము సంపాదించి నంతనే కార్యము లేదు. జనులను కాపాడవలయును. వానిదే జన్మము.

మ. భుజ దర్పంబును వెచ్చఁబెట్టి గడనం
 బున్ సేయ క్రాంతముల్
 బ్రజలన్ హింస యొనర్చ యే నరుఁడు దా
 భక్షించునో కుక్షికా
 కుజనుం డొక్క దినంబు దుర్వ్యధలకున్
 గోల్పోను; శల్యంబులన్
 భుజియింపన్ సరియా నొకో కడుపు తుప్రం
 బుల్ సేయు నానాటికిన్.

(సాది అనువాదము) ఉమర్ అలీషా.

---

# భారత భూమి స్వేఛ్ఛ నేల గోలుపోయెను?

—:o:—

(సి. ఎఫ్. ఆండ్రూసుగారు.)

హైందవ మహమ్మదీయైక్యతయే (శ్రీ మహాత్మా గంధి గారు తమ దివ్యచక్షుస్సుతో స్పష్టముగా జూచి కనుగొనినట్లు) ప్రప్రథమమును ప్రధానమునైన సమస్యయై యుండెను. దానికి గల బాహ్య నిరోధ మీవరకె తొలగింపబడినది. కాని యీవిషయమున చేయబడవలసిన దింకను జాలగలదు. ఇక నిప్పుడు నిమ్నజాతుల— అంటరానివారల, పాదముల క్రింద నడగద్రొక్కబడిన యీ బీద హిందువుల— సమస్య రెండవదిగా నాకు దోచుచున్నది. ఈ ద్వితీయ సమస్యా పరిష్కరణమునందే భారతీయుల స్వేఛ్ఛాలాభమునకు సరళమార్గ మిమిడియున్నది.

ఏ నాటి రాత్రి పండువెన్నెలలో ఆ బంగాళీ గ్రామమున నచటికి వచ్చియున్న జమీందారు లందరేకకంఠముతో, "మేము బీదల నిక నడగద్రొక్కము, బాధింపము, వారిగాన మొనరింపుచున్నారము" అని ప్రమాణము చేసి పలికిరో ఆపున్నమ రాత్రి నా కన్నుల యెదుటనే యీ రెండవ సమస్య పరిష్కరింపబడుటను చూచినట్లు తలంచితిని. ఆప్రదర్శనా క్షణముననే స్వేఛ్ఛాయుత యగు హిందూమాతను నాయెట్ట యెదుట దర్శింపగలిగితిని.

హిందూదేశ చరిత్రము యొక్క మూలతత్వము నిపుడు కనుగొంటిని. ఇంతదనుక నది నాకు వింతగ మరుగైయుండెను. కాని అది యిప్పుడు ప్రకాశితమై సుస్పష్టమైనది. హిందూదేశము స్వేఛ్ఛ నేల గోలుపోయెనో నేను కనుగొంటిని. శతాబ్దముల కొలది నిలచియుండిన హిందూ మహమ్మదీయుల విగ్రహము మాత్రమే దీనికి కారణముగాదు. అది యొక్కటి మాత్రమే మన హిందూదేశము పొందినంత సంపూర్ణనష్టమును కలిగించి యుండజాలదు. లేదు, కలిగింపలేదు. సంఘమునకు సేవసేయుచుండుటయె తమ విధాయక కృత్యముగా గల సంఘమునందలి నమ్రతరులును దరిద్రతరులు నగు వ్యక్తుల నడగద్రొక్కుట చేతనే హిందూదేశము తన స్వాతంత్ర్యమును గోలుపోయెను. వారు నిర్వర్తించుచుండిన సాంఘిక సేవకు వారు సన్మానింపబడుటకు బదు లేవగింపబడుచుండిరి. వారు ధనవంతులచేతను ఉత్తమజాతుల వారి చేతను నేల కడగద్రొక్కబడిరి. చాల తెగలు నామరూపములు నశించి మానవత్వమును గోలుపోవు దనుక నడగద్రొక్కబడినవి.

ప్రపంచమందలి జాతు లన్నిటిలో నీ హైందవ జాతి యొక్కటి మాత్రమె యీ విషయమున నిందకు పాత్రమైయున్నదని నే దలంచుట లేదు. ఈ కారణముననే, యీ పేదల నడగద్రొక్కుట చేతనే, ~~యూరపు~~జాతులు గూడ మన హిందూదేశపు బరాధీన దుస్థితి ననుభవించినవి. ఆమహా రష్యాజాతి యీ కారణమున నేటికిని బాధ ననుభవించుచున్నది. బ్రిటిషు సామ్రాజ్యమున నా జాతీయ సోదరుల చేతనే బీదలు బాధింపబడి యణచబడుట నేను ప్రత్యక్షముగ జూచియున్నాడను. దానికై ఆ దురాగతమునకై యాంగ్లేయులమగు మే ముత్తరవాదుల మయ్యెదమని నేను బాగుగ నెఱుంగుదును. కర్మసూత్రము ప్రతి యొక్కొక్క విషయమునను దనంతటనే పనిచేయుచున్నది. దాని యవిచలిత ధర్మము నుండి యెవరు తప్పించుకొనగలరు?

మదరాసు, సంయుక్త పరగణాలు, హిందూదేశమందలి మరి యితరభాగములందలి నిమ్నజాతుల స్థితిని గూర్చి నా కీవరకే కొంత యనుభవ ముండియుండెను. నిర్బంధ పరిశ్రమము యొక్క నీచ విధానమును దాని వలన నది యమలునకు వచ్చినప్పటినుండి కలుగు నిందా పరిహాసములును నేను కనుగొనిన వెల్ల నాకనుల నినుమడిగ తెరచినవి. చిరకాలము నుండి ప్రాక్షుబారి సుస్థిరములై యున్న యీ చెడుగుల నైనను దొలగింప బ్రారంభించువరకు హిందూదేశమునకు స్వేఛ్ఛా స్వాతంత్ర్యలాభము సాధ్యమా? అను ప్రశ్నము నాలో నేను మరల మరల వేసికొనియుంటిని. కాని దానికి వచ్చిన ప్రత్యుత్తరము "కాదు. ఈ చెడుగు లెంతవరకు బూర్ణముగా దొలగింపబడకుండునో యంత దనుక స్వరాజ్యలాభము సాధ్యము గాదు" అనియె.

హిందూదేశమున మనకు దీనసేవాదర్శ మొకటి కావలసియున్నది. విద్యార్థులలో గలిగెడు నీ నూతన సంచలన మీ యాదర్శమున కొక భౌతికాకృతి నొసంగుచున్నది.

మహాత్ముని గూర్చి యొక సుందరమగు కథ గలదు. దానినెన్నిమారులు చెప్పినను తనివి తీరకున్నది. మహాత్ముడే నవ్వి మందహాసవదనముతో నొకనాడు నా కా కథను చెప్పెను. అతడు చెప్పిన వెంటనే నాకన్ను లశ్రుపూరితములైనవి. ఆతని మనోహరసుకుమార నేత్రములందు నాదృక్కులు విలీనములైనపుడు ఆతని నుదురులయందలి సత్య సౌందర్యములు నా హృదయమును స్పందింపజేసెను.

మహాత్మాజీ నవ్వుచు నాతో నిట్లు పలికెను. ఒకానొక సమయమున దాను గావించిన సభలలో నొకదాని యధ్యక్షుడు యథాశక్తిని దన్ను గొనియాడుచు మహాత్మా గాంధీ జన్మచే వైశ్యుడైనను ఈ ప్రకృతావతారమున గుణముచే క్షత్రియుడును బ్రాహ్మణుడు నయ్యెనని బలికెనట. దానిపై మహాత్ముడు దాను మిగుల నాతురతతో గాంక్షించుచుండిన గౌరవమును శూద్రుడై యుండు గుణ గౌరవమును దననుండి యీ యధ్యక్షుడు తొలగించెనని ప్రత్యుత్తర మిచ్చెనట. మహాత్ము డీ విధమున బూర్ణముగ వెలిబుచ్చిన యీ దీనజన సేవాగౌరవము సరిగ తెలిసికొనబడువరకును యథార్థమగు స్వరాజ్యము లేదు. బుద్ధు డెట్లు నిరుపేదల సేవించెనో వారి కొఱకు తన జీవితము నెట్లు సమర్పించెనో యీ కథలను మన మెల్లరము చదివియె యున్నారము. ఇక నా యజమానుడగు క్రీస్తు చిరస్మరణీయములగు వాక్కులతో "ఎవడు గొప్పవాడు? విందునకు గూరుచుండిన వాడా? విందొసంగు వాడా? కాని మీయందు నేనొక సేవకునిగ నున్నాడను" అని పలికెను. క్రీస్తు తన్ననుసరించు వారి కెల్లరకు నొక విస్పష్టా

జ్ఞనొసంగెను. ఈ నా సోదరులలో నధమాధముని కెవ్వని కైన నే నేవాకృత్య మొనరించినను అది మీరు నాకే చేయుచున్నారు.

ఎవరు యథార్థముగ సేవింతురో వారే నిజముగ పరిపాలింతురను నీ దివ్యశాసనమును యీ సేవాగౌరవమును హైందవ జాతి మణు లత్యంత యథార్థముగ దెలిసికొనినట్లు నేను పలుమారు కనిపెట్టియుంటిని. ఆ కారణముననే గాంధీ మహాత్ముని అంత త్వరితముగ తెలిసికొనగలిగిరి. ఆయన పాదముల కడ దమ బంగారమును ఆభరణములను గానులుగ పోయుట కదియె కారణము.

హిందూదేశ మానవసంఘ పక్షమున నా సేవా దివ్య శాసనమును నిర్వహించుటకును సఫలీకరించుటకు నీ నవ విద్యార్థి సంచలనమున నిక విద్యార్థుల కార్యము నిలిచియున్నది. ఏలనన మహాత్ముడు స్వయముగ చెప్పినట్లు వెలివేయబడిన వారి యందును పేదలందును అడగద్రొక్కబడిన వారి యందును, దరిద్రితులందును నీచతములందును గతిలేని వారి యందును స్వరాజ్యము తన్నుదాను నెలకొల్ప కొనవలెను.

గూ. స.

---

# నిన్ను నీవు పరీక్షించుకొనుము.

—:o:—

ఈశ్వర సృష్టిలోని సకల ప్రాణులలో శ్రేష్టజీవి మానవాత్మ. ఈ యాత్మ ధరించిన తోలుతిత్తిని కాపాడుటకు ఈశ్వర నిర్మిత స్వాభావిక ఆహార మేమి? తాను మాంసము దిను ప్రాణి వర్గములోని వాడా? లేక శాకములను భుజించు ప్రాణికోటిలోని వాడా? అను ప్రశ్న తన్నుదా వేసుకొని అంతరాత్మ జవాబును నిరీక్షించుకొనుము. చెవులు, ముక్కు, కన్నులు, నాలుక, నఖములు, నీళ్లుత్రాగు విధము, పసిబట్టు విధము, చెమటపట్టు విధము, ప్రేవుల (అంత్రముల) కొలత, జనన సమయమున శిశువు నేత్రముల వ్యవస్థ మొదలగు దైవకృత అవయవముల నిర్మాణమును, అవిటి స్వాభావిక గుణములును పరీక్షించినచో, మాంసాహారము, శాకాహారము జేయు ప్రాణుల దేహయంత్ర ధర్మములు భిన్నభిన్నముగా రచించబడినట్లు స్పష్టముగా తెలియగలదు.

ఇక మానవుడు ఈ రెండు సముదాయములలో అనగా మాంసాహారి పక్షములోని వాడా లేక శాకాహార పక్షములోని వాడా, అను ప్రశ్నమునకు పైనుదాహరించిన ఒక్కొక్క అవయవముల ధర్మములను సామాన్యపు తెలివితో విచక్షణ జేసిన, తర్కవితర్కలు అవసరము లేక శాస్త్రి శాస్త్రములతో పని లేక మానవుడు తాను నిజముగ శుద్ధ శాకాహార జీవియని నమ్మకము కలుగును.

సోదరా! నీ రెండంగుళముల నాలుక రుచికి లోబడి, "అంబా" యని యేడ్చుచు తాను నరకబడుటకు నీడ్చుకొని పోవునపుడు తన చిన్న చిన్న పిల్లల వంక జూచు దైన్యపుచూపుల నైనను గమనింపక, మొండెము వేరు, తల వేరు చేయుటకేల కత్తులు నూరెదవు? దేవుడు నిన్ను దీనులను రక్షించుటకు పుట్టించినాడు గాని భక్షించుటకు గాదను సత్య జిజ్ఞాసుడవు గమ్ము. ఇక చాలు. నిబ్రితము సమీపించుచున్నది. మిగత దినములైన దయగల జీవివై అభయదాన మొసగు? నీ స్వార్థపిశాచ తృప్తి కొరకు ఇతర ప్రాణుల గొంతులు కోసి, ప్రతిఫల పాశబద్ధుడవు గాక జాగ్రతగా నడుచుకొనుము? నీ జీవితములో "అహింసా" ధర్మము వ్యాపించుటకు కొంత సమయము నిమ్ము ? అదుగో (దక్షిణ) హైదరాబాదులో శ్రీ జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలివారి దివ్యమైన పనిని దీక్షతో బూని దక్షిణదేశమంతట "అహింసా" ధర్మబీజములు వెదజల్లుటకు ప్రయత్నించుచున్నారు. నీవు కోరినచో శాకాహార సంబంధ కరపత్రము లుచితముగా పంపించెదరు. ఉపదేశకుల ద్వారా అచ్చటచ్చట శాఖాసంఘముల నెలకొల్పుచున్నారు. కావున సుక్షేత్రి మానవులగు స్వయం సేవకు లేర్పడుటకును, ఈ పవిత్ర ధర్మమును విరివిగా వ్యాపింపజేయుటకును మిమ్ముల ప్రార్థించుచున్నారము.

దయయే దేవుడు, దయగల హృదయమే దేవాలయము, దయగలవాడే భక్తుడు.

అహింసా ధర్మదాత.

---

# సమాచారము.

—:o—:O:—:o:—

గోదావరి జిల్లా సహాయ నిరాకరణోద్యమ నాయకులపైని కేసు ఫిర్యాది సాక్ష్యము సరిగా లేనందున 30 వ తేదిన కొట్టివేయబడెను.

బందరు మునిసిపాలిటీ వ్యవహారము లన్నియు తెనుగునను జరుపబడవలెనని తీర్మానింపబడెను.

గుంటూరు మునిసిపాలిటీలో సహాయ నిరాకరణవాదు లధిక సంఖ్యాకులు సభ్యులైరనియు, నిరాకరణ వాదులలో ప్రముఖులగు మహమ్మద్ రాజా సాహెబ్ బెల్గామీగారు చైర్మనుగా నెన్నుకొనబడిరనియు తెలియుచున్నది.

కాకినాడ మునిసిపలు సరిహద్దులలో కల్లు సారాయి దుకాణములు లేకుండ జేయుమని ఆ మునిసిపాలిటి వారు దొరతనము వారికి సిఫారసు చేసిరి.

గాంధీ మహాత్ముడు జూన్ ౧౮ వ తేదిన చెన్నపురికి రావచ్చునట.

స్వాగత పత్రమునకు ప్రత్యుత్తరముగా కోర్టులను వెళ్లకుండ తమ తగాదాలు తామె పరిష్కరించుకొనుట మంచిదని రాంచీ నగర భూస్వాములకు సింహా ప్రభువు గారు హితము చెప్పిరి.

సామ్రాజ్య దిన మహోత్సవ సందర్భమున వైస్రాయిగారు సిమ్లాలో ప్రసంగించుచు ఆంగ్లేయులకు వలె హైందవులకును సామ్రాజ్యమున్న సంతోషముగా నుండు దినములు త్వరలో రానున్నట్లు తమ విశ్వాసము వెల్లడించిరి.

ఇప్పుడు రవీంద్రనాథ ఠాకూరు గారు స్విట్జర్ దేశమున నున్నారు. ఇక త్వరలోనే మన దేశమునకు రానున్నారట.

సత్యమేవ జయతే

ధర్మసాధని

శనివారము, జూన్, ౪, ౧౯౨౧.

## గొప్ప మార్పు.

—:o:—

గాంధిమహాత్ముని నాయకత్వమున మన దేశమందు రాజకీయోద్యమము ఒక గొప్పమార్పును పొందినది. రాజకీయ సభలయందు సాంఘిక జీవనముతో రాజకీయోద్యమమున కెట్టి సంబంధము నిరూపింపకుండుటకే గాక మతసాంఘిక విషయములను గూర్చిన చర్చ రానియ్యకుండుటకు నాయకు లింతవరకు జాగ్రత్త పుచ్చుకొనుచుండిరి. రాజకీయోద్యమమును పాలించి నడుపవలసినవి మతము, న్యాయము గావనియు, మోసము, తంత్రము లేకుండ రాజకీయోద్యమము జయప్రదము కాజాలదనియు సామాన్యముగ విశ్వసింపబడుచుండెను. ధర్మమునే యాధారము చేసికొని రాజకీయాందోళనము జరపిన మహనీయులగు వ్యక్తు లింతకు పూర్వము మన దేశమున లేరని మా యభిప్రాయము గాదు. రాజకీయోద్యమమునే ధర్మమనుసరించునట్లు చేయుటకు ఇప్పుడె ప్రారంభమని తలంచుచున్నాము.

తమ సిమ్లా ప్రయాణమును గూర్చి వ్రాయుచు మహాత్మ గాంధిగారు.

"I therefore gladly seized the opportunity of waiting upon His Excellency and of assuring him that ours was a religious movement designed to purge Indian political life of corruption, deciet, terrorism and the incubus of white superiority."

"The roots of Non co-operation lie not in hatred but in justice, if not in love."

"హిందూదేశమందలి రాజకీయ జీవనము నుండి అవినీతి, మోసము, దౌర్జన్యము, శ్వేతజాతుల యాధిపత్య ప్రాబల్యము తొలగించుట కుద్దేశింపబడిన మతోద్యమమె మాది యని రాజప్రతినిధిగారిని దర్శించి వారికి నచ్చ చెప్పుటకు కలిగిన యవకాశమును నేను సంతోషముతో గైకొంటిని."

"సహాయ నిరాకరణోద్యమము యొక్క మూలములు ద్వేషమునందు లేవు. ప్రేమయందు గాక పోయినను ధర్మమునందు నాటుకొని యున్నవి." అని తెలిపిరి. రాజకీయాందోళనమును ఈ తీరున ధర్మబద్ధము గావించుటకు గాంధి మహాత్ముడు చేయు ప్రయత్నములు అత్యంత శ్లాఘనీయములు. ఆ ప్రయత్నములందు ఈశ్వరుడు వారికి జయము కలుగ జేయు గాక యని యభిలషించు చున్నాము.

గాంధి మహాత్ముని యుపదేశములు బాగుగ గమనింపక పోవుటచేతనె వారిపై కొన్ని ఖండనలు వెలువడు చున్నవని తోచుచున్నది. దౌర్జన్యము సహితము వారి కారోపించుచు మాడరన్ రివ్యూ అంతటి పత్రికయె త్వరపడి వ్రాసి వారి బోధలను తరువాత తెలిసికొని మొదట తొందర పడినందులకు క్షమాపణ వేడినది. వారికి దురుద్దేశములు, నీచభావములు ఆరోపించుచు విచ్చలవిడిగ విమర్శనలు వ్రాయుచు వచ్చిన 'ఇండియన్ మెసెంజరు' గత సంచిక యందు, బొంబాయి యుపన్యాసములో వారు చెప్పిన అంశములు చూడకయె తాను వ్రాసిన విమర్శనము పరిహరించుకొను చున్నాననియు, రాజకీయ నిరంకుశత్వముతో సాంఘిక నిరంకుశత్వమును కలిపి రెంటిని వారు ఖండించిరనియు అంగీకరించినది. కాని అది యెత్తిపొడుపు ఇంకను మానలేదు. వారు ఈ చెప్పుట, పంచమ బాలికను పెంచుకొనుట, చాలనట. రాజకీయ విషయములలో వలె ఇతర విషయములలోను ఆందోళనము జరపవలెనట. అస్పృశ్యతను మాన్పుటకు, మద్యపానము నిర్మూలించుటకు, హిందూ మహమ్మదీయులను యావద్దేశీయులను ఏకీభవింప జేయుటకు గాంధి మహాత్ముడు సలుపు ఆందోళనము ఆ పత్రిక ఇంకను చూడ జాలని స్థితిలో నున్నందులకు విచారించు చున్నాము. కన్నులు మూసికొని వ్రాయబడు విమర్శనలు ఇటులనె యుండును. గాంధి మహాత్ముని చరిత్రము, ప్రసంగములు శ్రద్ధతో చదువ నెల్లరిని గోరుచున్నాము.

గాంధి మహాత్ముడు వాక్చూరుడు గాడు; కార్యశూరుడు. నోటితో నొకటి చెప్పి యింకొకటి చేయువాడు గాడు; విశుద్ధవర్తనుడు. జాతీయోద్యమము యొక్క జయాపజయములు న్యాయముపై నాధారపడి యుండునని యూరక చెప్పుచుండ లేదు. జాతీయోద్యమమునందు సాంఘిక విషయముల కెంత ప్రాముఖ్యత నొసంగి యెట్టి పరివర్తనము తీసికొని వచ్చెనో సిమ్లా ప్రయాణ వ్యాసమునందె నిమ్నజాతులను గూర్చి వారు నివేదించిన యభిప్రాయముల వలన స్పష్టపడును. అవి వేరొకచో ప్రచురించినాము. మానవుడు తప్పుచేయుట సహజము. కాని అది తెలిసినప్పుడు దిద్దుకొనుట వాని విధి. తన్మూలముననె వారు అధికుడు కాగలుగుచున్నారు. ఈ ధార్మిక సూత్రమును గూడ ప్రవేశపెట్టి రాజకీయ జీవనమును గాంధి మహాత్ముడు ఉన్నత పరచుట మిక్కిలి సంతోషముగా నున్నది. ఆఫ్గనులను హిందూదేశముపై దండెత్తి రమ్మని ఆహ్వానించినట్లు తమ వ్యాసము అర్థమిచ్చుచున్నదని సి, ఎఫ్. ఆండ్రూసు గారు తమకు తెలుపగా, అట్టి పొరపాటు జరిగినందులకు విచారించుచు అది తమ యుద్దేశ మెంతమాత్రము గాదని ప్రకటించిరి. బొంబాయిలో లజపతరాయిగారు ఏమొ తొందరపడి యనుచితముగ ప్రసంగించిరని తమకు మిత్రులవలన తెలిసి, అట్టిది జరిగియుండిన పక్షమున, క్షమాపణ వేడుకొనుమని వారిని గోరిరి. కాని అట్లు జరుగలేదని తరువాత తెలిసికొనిరి. ఈ యుత్కృష్టాదర్శము యొక్క ప్రేరణవలననె అలిసోదరులు తమ యుపన్యాసములలో తాముద్దేశింపక పోయినను దౌర్జన్యము పురిగొల్పు మాటలు కొన్ని వెలువడినందులకు వగచుచున్నామని ప్రచురించిరి. ఈరీతిన న్యాయమును, ధర్మమును అనుసరించుచు వచ్చినచో, రాజకీయోద్యమము తప్పక జయము గాంచు ననుటకు సందియ మేమి?

---

గాంధిగారి సమాధానము:—

రామమోహన తిలకులను ‘పిగ్మీస్’ అని మహాత్మ గాంధిగారు ఒక సందర్భమున అనిరనియు, అందునకై వారు కొన్ని ఖండనలకు గురియైరనియు పాఠకులకు తెలిసియెయున్నది. మహాత్మ గాంధిగారు వానికి సమాధాన రూపముగ తమ ‘యంగు ఇండియా’ పత్రికలో కొంత వ్రాసిరి. సామాన్య జనులను వశపరచుకొనుటలో రామమోహన తిలకుల కంటె చైతన్య కబీర్, నానక్, గురు గోవిందసింగ్, శివాజి, ప్రతాప్ అధికులనియె తమ విశ్వాసమును తిరిగి స్థిరపరచిరి. మొదట పేర్కొనబడిన పేరులలో శంకరుని పేరు గలదు. ఈతూరి నుదాహరింపబడక పోయినను ఆపేరు కూడ నున్నదనియె తలంపవలసి యుండును. శంకరుడు జ్ఞాని; పండితులతో వాదనలు సలిపి తన సిద్ధాంతము స్థాపించెను ఆతడు మొదట వశపరచుకొనినది పండితులను. కాలక్రమమున సామాన్య జనులలోనికి ఆతని సిద్ధాంతము వ్యాపించినది. రామమోహనుని యాధిక్యత శంకరుని వంటిదని తలంచుచున్నాము. పేర్కొనబడిన యితరులందరు భక్తులు, కర్మయోగులు. వారి సాధన విధాన మనుసరించియె వారు తమ జీవితకాలములోనె సామాన్యజనుల గౌరవమునకు పాత్రులు కాగలుగుదురు. ఆకారణమున, భక్తి కర్మమార్గము లనుసరించు వారికంటె జ్ఞాన మార్గావలంబులు తక్కువ వారు గారు. ఎవరి యాధిక్యత వారిదె. ఆంగ్లము నేర్చుకొనుట వలన గాక, ఒక విధమగు విధానమునకు లోనగుట చేతనే రామమోహన తిలకులు వెనుకబడిరనియు, అసలు ఆంగ్లవిద్య కూడనిది కాదనియు మహాత్మ గాంధిగారు ఈ క్రింది వాక్యములలో విశదపరచిరి.

"No doubt they both gained from their knowledge of the rich treasures of English literature. But these should have been accessible to them through their own vernaculars. No country can become a nation by producing a race of translators."

దేశస్థులందరు పరభాష ద్వారమున భావములు గ్రహించుట వలన నష్టమె. కాని పరభాషయందలి విశేషములు తెలిసికొనుటకు, వానిని దేశభాషలోనికి తీసికొనివచ్చుటకు రామమోహనుని వంటి ధీశాలురు కొందరు పాటుపడక తప్పదు గదా?

---

## ప్రపంచ మహా పురుషుడు.

—:o-:O:-:o:—

అమెరికాలో ప్రచురింపబడెడి "న్యూయార్కు కాల్" అను పత్రిక ఇటుల వ్రాయుచున్నది.

"ఏప్రిలు ౧౦ తేది యుదయమున, కమ్యూనిటీ చర్చికి ఆచార్యుడగు రివరెండు జాన్ హెయినిసు గారు "ప్రపంచము నందెల్ల ఉత్కృష్ట పురుషులెవరు" అను విషయమై లిరిక్ నాటకశాలయందు ధర్మప్రసంగము గావించుచు, హిందూదేశమున సహాయనిరాకరణోద్యమ నాయకులగు గాంధియే ప్రపంచమునందిప్పుడు జీవించియున్న వారలలో కెల్ల నుత్కృష్టపురుషుడని వెల్లడించెను. లెనిన్, రోలఁ గాన్లి

కన్న గాంధియే యుత్తముడని హోమ్సుగారు పే ర్కొనిరి. గాంధియందు, లెనినుగారి కార్యాచరణ శక్తియు, రోలన్‌గారి భావనాశక్తియు, మిళితమై యున్నవని, వారి యభిప్రాయము. పరివర్తన మేర్పాటు జేయుటలోను, కార్యమును చేసి చూపుటలోను లెనిన్‌గారి వలె గాంధి సామర్థ్యమును కనుబరచెననియు, ఐనను రోలెనుగారు అధిరోహించిన భావనాశృంగమును, గాంధి జేరగలిగెననియు, హోమ్సుగారు చెప్పిరి. గాంధిని కేవల రాజనీతివిశారదు డనుట కంటె, క్రీస్తు బుద్ధులవలె మతకర్త యని చెప్పట న్యాయ్యముగ నుండు నని, వారి యభిప్రాయము." (ఆంధ్రపత్రిక.)

---

# అస్పృశ్యత.

—:o-:o:-:o:—

ఈ విషయమై మహాత్మా గాంధిగారు వ్రాసిన దానికి ఆంధ్రపత్రిక యందలి తర్జుమా:—

అస్పృశ్యతను నే నెందుకు ముందుపెట్టితి ననగా దాని విషయమై కొంచెము వెనుకబడు చున్నటుల గాన్పించుచున్నది. హిందూ నిరాకరణావలంబులు ఆ విషయమును గూర్చి యుపేక్ష వహించుటకు వీలు లేదు. ఖిలాఫాతు అన్యాయమును మనము తొలగింప వచ్చును గాని హిందూసంఘమును అస్పృశ్యతా దోషము పీల్చి పిప్పిచేయు చున్నంతవరకు స్వారాజ్యము సమీపింపజాలదు. హిందూదేశములో ఏ వంతు ప్రజలను అధోగతియం దుంచు నంతవరకు స్వారాజ్యమనునది అర్థరహితమగు పదముగ నుండును. ఈ పవిత్రోద్యమమున భగవానుని సాయము మనము కోరుచున్నాము. కాని భగవత్సృష్టిలో మిగుల నర్హులైన వారికి మానవ స్వాతంత్ర్యమును నిరాకరించుచున్నారము. కరుణారహితులమై ప్రవర్తించుచు భగవానుని పీఠము మోప్రిల, ఇతరులు పెట్టెడి కష్టములనుండి తొలగింపుడని మన మెటుల ప్రార్థింపగలము.?

---

# లేఖలు.

---

శ్రీ వీరేశలింగ వర్ధంతి.

ది ౨౭-౫-౨౧ తేది మహాత్మ కందుకూరి వీరేశలింగం పంతులుగారి వర్ధంతి దినము గావున శ్రీయుత గుజ్జుం గోపాలకృష్ణారెడ్డిగారి యాజమాన్యము క్రింద మా గ్రామము (పిల్లుట్ల) లో నొక సభ గావింపబడెను. తత్సభలో గుజ్జుం గోపాలకృష్ణారెడ్డిగారు ప్రార్థనను చేసి శ్రీ పంతులుగారి జీవిత చరిత్రమును గూడ నుపన్యసించిరి. బత్తుల శింగరయ్యగారు ఈశ్వరుని పితృభావమును మానవుని భ్రాతృభావమును గూర్చియు, తుమ్మకోట వేంకటకృష్ణయ్యగారు మాంసభక్షణ మద్యపాన నిషేధములను గూర్చియు, నేను స్త్రీవిద్యను గురించియు నుపన్యసించితిమి. తరువాత గోలి నరసయ్యగారు, గుజ్జుం అప్పయ్యగారు శ్రీ పంతులుగారి మరణ దుఃఖమును వెలిబుచ్చు మహాకవి శాళ్ళకూరి నారాయణరావుగారి విరచితమైన పద్యములను జదివిరి. అంతట గుజ్జుం గోపాలకృష్ణారెడ్డిగారు కుంటి, గుడ్డివారికి వస్త్రదాన మొసంగిరి. సభ మేళతాళములతో జయప్రదముగా ముగింపబడెను.

గోలి సత్యనారాయణ.

---

వాయల్పాడు.

ఈ పురమున ౩౦-౫-౨౧ తేది రాత్రి తంబళ్లపల్లె నాటకసమాజము వారు ఏకాదశీ మహాత్మ్యమును, రుక్మాంగద నాటకమును ప్రదర్శించి జనుల నానందాంబుధి నోలలాడింప జేసిరి. వేదశాస్త్రముల బాటింపక నాస్తికులై, మద్యపాన, మాంసభక్షణ పరదారాధనాపహారులాదిగా గల భూలోక వాసులకు విధించు యమలోక దండనలు ప్రజల కట్టెదుట కన్పడునట్లు చేసి భీతావహ చిత్తులుగా చేసిన యమదర్బారు యెంతయు చిరకాల స్మరణీయము.

యమలోక దండనలకంటె యెక్కువ దండనార్హులగు యీ పురవాసులలో కొందరి నామముల, పై నాటకసభ్యులలో నొకరు ప్రథమ రంగమున, ఉపన్యాస రూపమున స్తోత్రము చేసి కొనియాడుట చూడ వింతగా యున్నది. సమాజ ప్రధానులగు టి. యమ్. నారాయణరెడ్డిగారు బీదబాలుర విద్యాభివృద్ధికై ద్రవ్యమును నాటక ప్రదర్శన మూలమున సేకరించి స్వార్థపరుల కాదర్శముగా లోకోపకార కార్యములను చేయుట యెంతయు ప్రశంసనీయము. శ్రీ రెడ్డిగారిని దేవుడు ఆశీర్వదించి కాపాడును గాక.

ఒక విలేఖరి.

---

## ధర్మసాధని.

చందా వివరము.

| | |
|---|---|
| రాజపోషకులకు | వారి చిత్తానుసారము. |
| పోషకులు | రు. ౧౨-౦-౦. |
| సహాయులు | ,, ౬-౦-౦ |
| చందాదారులు | ,, 3-0-0. |

విద్యార్థులకు గాని యెవ్వరికి గాని చందా తగ్గించుటకు వలను పడదని యిదివరకె తెలుపబడెను. కాన అందుకై ఎవ్వరును వ్రాయకుందురు గాక!

**The Dharma Sadhani Press,**

COCANADA.

*All Kinds of Job work*
*in*
English & Telugu
*Promptly and Neatly*
*executed.*

## యోగము.

బ్రహ్మానంద కేశవచంద్రుని సుప్రసిద్ధ గ్రంథమునకు ఆంధ్రీకృతము. వెల **0-2-6.**
పోస్టుద్వారా పంపగోరువారు **0-3-6** పోస్టు బిళ్లలు ఈ క్రింది విలాసమునకు పంపవలెను.

ధర్మసాధనీ కార్యస్థానము, కాకినాడ.

## కేసరి—పత్త్రత్రయము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగాను పోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, మూత్రకాఠిన్యము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీమర్మవ్యాధులను కుదుర్చును. 24. డో రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి దావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహావ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10 0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్యసన్నిజ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహౌషధ్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,
ఎగ్మోర్, మదరాసు.

# P. SUBBA ROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

### శాక్కరయను పంచదార బిళ్లలు.

చెక్కరకన్న 550 మడుగులు తీపు అధికముగా గల శాక్కరెట్ అను వస్తువు చిన్న బిళ్లలుగా మాకొఱకై స్పెషలుగా శీమలోనుంచి తయారు చేయబడి తెప్పించి అమ్ముచున్నాము. ఒక శేరు పాలు, లేక కాపీ లేక, తేయాకు ఒకటి లేక రెండు బిళ్లలు వుపయోగించినా ఒక వీడికెడు శాక్కరను వుపయోగించినా యెంత మధురముగా తీపుండునో అంత తీపును యిచ్చును. మనం సాధారణముగా వాడుకొను చక్కరనియే వుపయోగించిన మధుమూత్రరోగులకున్ను చక్కెర వుపయోగించిన యెడల మధుమూత్రములు వచ్చివేయును. అని సంకోశపడేవాళ్లకున్ను "శాక్కరెట్" చాలా వుపయోగము గల వస్తువు చక్కరకన్న వెల సరసము. చక్కరయొక్క దుర్గుణమునకు బయపడి అనేకులు చక్కర లేకుండనే కాపీ, తేయాకు, పాయసము మొదలైన పాకములు భుజించగలరు. అటువంటివారలకున్ను "శాక్కరెట్ యొక్క" వుపయోగము యింతేయని లెక్కపెట్ట వీలులేదు.

సీసా 1 కి అ 0-8-0. వి. పి. శెలవు 1 మొదలు 12 సీసాలవరకు పంపను అ 8 ప్రత్యేకము.

### బొల్లికి మందు.

పైన వ్రాయవలసినది, ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పని చేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి, చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

## అమృతాంజనము.

సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్తక్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనె వ్రాసుకొనవలయును.

| లామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్నినొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫ్రిరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మద్రాసు.



శ్రీమాన్ వైద్యరత్న పండిత

డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

41, ఆచారప్పన్ వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలురీతిగా మందులు విక్రయింపబడును. ప్లేగు, కలరా, ఇన్ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును. తదితర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎస్. మాధవనాన్ (ఆయుర్వేదాచార్య)

తంతి విలాసము: 'పండిట్', మదరాసు. } డి. దేశికాచార్యులు, జాయింటు ప్రొప్రయిటర్లు.


## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | | | |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.


**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)


V. P. *Rs.* *As.* **To M. R. Ry.**



61 Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,
Rajahmundry.